విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



EPAPER.MANAVAARTHA.NET

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:186 | volume: 1, Issue:186 | మంగళవారం 03 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారు. నిన్న రాత్రి 2.50 గంటలకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయన ల్యాండ్ అయ్యారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో నిర్వహించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన అమెరికాకు వెళ్లారు. అక్కడ ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కి చెందిన కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో లీడర్‌షిప్ కోర్సును పూర్తి చేశారు. జనవరి 25 నుంచి 30 వరకు 'లీడర్‌షిప్ ఫర్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ' పేరిట నిర్వహించిన ప్రత్యేక తరగతులకు సీఎం హాజరయ్యారు. ఈ కోర్సులో ప్రపంచవ్యాప్తంగా 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది ప్రతినిధులతో కలిసి ఆయన శిక్షణ పొందారు. పాలన, నాయకత్వం, భవిష్యత్ విధానాలపై ఈ కార్యక్రమంలో విస్తృత చర్చలు జరిగాయి. అమెరికాలో కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్వదేశానికి తిరిగి వచ్చారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ లీడర్‌షిప్ కోర్సు నేపథ్యంలో సీఎం పర్యటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో విశేష చర్చనీయాంశంగా మారింది.

## నరవాణే పుస్తకం వ్యాఖ్యలపై లోక్‌సభలో రగడ



**న్యూఢిల్లీ:** మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కేంద్ర బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో భాగంగా మాట్లాడిన రాహుల్, చైనా అంశంపై నరవాణే తన పుస్తకంలో పేర్కొన్న వ్యాఖ్యలను ఉదహరించారు. ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన పేజీలను సభలో చూపిస్తూ, తన వాదనకు అవి ఆధారమని చెప్పారు. అయితే ప్రచురణ కాని పుస్తకం నుంచి వ్యాఖ్యలు చేయడం పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ హౌజ్ రూల్స్‌ను ఉల్లంఘించారని ఆరోపించారు. ఆ పుస్తకం నిజంగా ప్రచురితమైందా లేదా అనే విషయాన్ని స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. వ్యాఖ్యలకు ఆధారంగా చూపుతున్న పుస్తకాన్ని సభలో ప్రవేశపెట్టాలని ఆయన పట్టుబట్టారు. ఈ అంశంపై రాహుల్, రాజ్‌నాథ్ సింగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. హోం మంత్రి అమిత్ షా కూడా జోక్యం చేసుకుని వివరణ కోరారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, తాను విశ్వసనీయ సమాచారం ఆధారంగానే మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇండో▯చైనా సంబంధాలపై మాట్లాడే హక్కు తనకుందని, ఏ నిబంధనలు తనను అడ్డుకోలేవని అన్నారు. చైనాతో సంబంధాలపై చర్చించేందుకు ఏ రూల్స్ అడ్డొస్తున్నాయో చెప్పాలని స్పీకర్‌ను కోరారు. అయితే సభా వ్యవహారాలు కొనసాగుతున్న సమయంలో మ్యాగజైన్‌లు లేదా వార్తాపత్రికల కథనాలను ప్రస్తావించరాదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. చైనా అంశం అత్యంత సున్నితమైనదని, దానిపై సభలో సీరియస్ చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ భద్రత, విదేశాంగ విధానంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో ప్రతిపక్ష నేతను అడ్డుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ వివాదం తీవ్రరూపం దాల్చడంతో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపు తప్పడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు.

## మయన్మార్ కేంద్రంగా నేరాలు..



**బీజింగ్:** మయన్మార్‌ను కేంద్రంగా చేసుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో నలుగురికి చైనాలో ఉరిశిక్ష అమలైంది. బాయి ఫ్యామిలీ మాఫియాకు చెందిన ఈ నలుగురిపై మరణశిక్షను అమలు చేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియేట్ పీపుల్స్ కోర్టు అధికారికంగా వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసాలు, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు నిర్ధారణ కావడంతో గత ఏడాది కోర్టు వీరికి మరణశిక్ష విధించింది. తాజాగా ఆ శిక్షను అమలు చేసినట్లు చైనా అధికారులు తెలిపారు.వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, అక్రమ జూద కార్యకలాపాల్లో పాల్గొన్న ఈ మాఫియా, తమ వద్ద పనిచేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలను తీసిందనే ఆరోపణలు కూడా ఎదుర్కొంటోంది. ఈ ఘటనల నేపథ్యంలో బాయి ఫ్యామిలీ మాఫియాకు చెందిన నలుగురికి మరణశిక్షను అమలు చేయడం ద్వారా చైనా కఠిన సందేశం ఇచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ ప్రచారం



**హుస్నాబాద్:** హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో కేశవేని రమేష్, 13వ వార్డులో పచ్చిమట్ల శ్రీకాంత్‌లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుంటూ, హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పొన్నం ప్రభాకర్ వివరించారు. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో జరిగిన పనులను గుర్తుచేస్తూ, ఇంకా మిగిలి ఉన్న సమస్యలపై కూడా పనులు కొనసాగుతున్నాయని ప్రజలకు వివరించారు. ప్రజల సహకారంతోనే మిగతా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేశవేని రమేష్, పచ్చిమట్ల శ్రీకాంత్‌లకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. వార్డుల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే అభ్యర్థులుగా వీరిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. డోర్ టు డోర్ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో మరింత అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు అవసరమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతామని నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సముద్ర యుద్ధాల్లో భారత్ కొత్త దిశ




**న్యూఢిల్లీ:** భారత నౌకాదళ యుద్ధ వ్యూహంలో కీలకమైన మార్పు చోటుచేసుకుంటోంది. సముద్ర యుద్ధాల్లో ఇక క్షిపణుల సంఖ్యకన్నా వాటి వేగం, దాడి పరిధి, ఒక్క దెబ్బలో కలిగించే నష్టం ప్రధానంగా మారుతున్నది. ఈ దిశగా కేంద్ర బడ్జెట్‌లో రక్షణ రంగానికి కేటాయింపులు పెంచుతూ, భవిష్యత్ యుద్ధాలకు అనుగుణంగా నౌకాదళాన్ని సిద్ధం చేస్తున్నట్లు రక్షణ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు భారత నౌకాదళానికి నిరోధక శక్తిగా నిలిచిన క్షిపణులు కీలక పాత్ర పోషించాయి. అయితే, ఇప్పుడు అత్యంత వేగంతో ప్రయాణించి శత్రు నౌకల రక్షణ వలయానికి దూరం నుంచే లక్ష్యాన్ని ఛేదించే కొత్త తరహా క్షిపణుల అభివృద్ధిపై దృష్టి సారించారు. లక్ష్యాన్ని తాకే సమయంలో ఏర్పడే భారీ ఢీ ప్రభావంతో శత్రు నౌకల నిర్మాణం దెబ్బతినడం, రక్షణ కవచాలు ఛేదించబడటం, కమాండ్ వ్యవస్థలు నిర్వీర్యం కావడం వంటి నష్టాలు సంభవించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ఆయుధాల అభివృద్ధి మాత్రమే కాకుండా, భారత నౌకాదళ యుద్ధ సిద్ధాంతంలో వచ్చిన మౌలిక మార్పుగా రక్షణ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు దాడులను తట్టుకునే వ్యూహం నుంచి, ప్రత్యర్థికి అడ్డుకోలేని దాడులు చేసే దశకు భారత్ అడుగులు వేస్తోందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. సముద్రంలో బహుస్థాయి రక్షణ వ్యవస్థలను నిర్మిస్తున్న దేశాల మధ్య వేగం, పరిధి కలిగిన దాడి సామర్థ్యమే భవిష్యత్ నిర్ణాయక శక్తిగా మారనుందని పేర్కొంటున్నారు.

## పాక్ నుంచి వలస వచ్చిన హిందూ దళితులకు ఇండ్లు ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ నుంచి వలస వచ్చి భారత్‌లో నివసిస్తున్న హిందూ దళితులకు ప్రభుత్వం తప్పనిసరిగా ఇండ్లు కేటాయించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేవలం భారత పౌరసత్వం ఇవ్వడం సరిపోదని, గౌరవంగా జీవించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్రానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్ లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన హిందూ దళితులు ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని కోర్టు గుర్తించింది. ముఖ్యంగా మజ్ను కా తిలా, సిగ్నేచర్ బ్రిడ్జి పరిసరాల్లో ఎక్కువ మంది హిందూ దళితులు నివసిస్తున్నారని పేర్కొంది. అయితే ఆక్రమణల పేరుతో వారి నివాసాలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండటంతో వారు నిత్యం భయంతో జీవిస్తున్నారని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు వారి జీవన భద్రతను మరింత దెబ్బతీస్తాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో సుమారు 250 కుటుంబాలు పాకిస్తాన్ నుంచి వలస వచ్చి నివసిస్తున్నాయని, దాదాపు వెయ్యి మంది వరకు హిందూ దళితులు ఉంటారని అంచనా. కొన్నేళ్లుగా భారత్‌లో జీవిస్తున్నప్పటికీ సరైన నివాస భద్రత లేకుండా గడుపుతున్న వీరి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం పరిచిన కాంగ్రెస్ పార్టీ

**-గ్రూపులను పక్కన పెట్టి చెమటోడ్చుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి...**
**-ఇంటింటిని చుట్టేస్తున్న సిద్దిపేట డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి ...**
**-కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు ప్రాధాన్యత ...**

**గజ్వేల్ ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి కుటుంబం ఇంటింటిని చుట్టేస్తూ చెమటోడ్చుతున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నర్సారెడ్డి గ్రూపులను పక్కన పెట్టి అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం కలసి వస్తోంది. ముఖ్యంగా ప్రతి అంశంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్న ఆయన కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూశీడడం కలిసి వచ్చే అంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులకే అవకాశం కల్పించగా, తనదైన శైలిలో సీఎం రేవంత్ రెడ్డి నుండి నిధులు సాధిస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తుండడం శుభ పరిణామం. కాగా ఉప్పు నిప్పులా ఉన్న పలువురు కాంగ్రెస్ నేతలు ఐక్యంగా ముందుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం పరిచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు ఆయన సతీమణి మధుశ్రీ, కూతురు సిద్దిపేట డిసిసి అధ్యక్షులు అంక్షా రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అవినీతి, ప్రజలకు అందుబాటులో ఉండని స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ పై నిప్పులు కక్కుతున్నారు. గత రెండేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వ సొమ్మును మెక్కుతుండగా, బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని వారు ఇంటింటి ప్రచారంలో స్పష్టం చేస్తున్నారు. తనకు ఎలాంటి పదవులు లేనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుండగా, గజ్వేల్ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొంటున్నారు. ముఖ్యంగా మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా నిధులు సాధించడంతోపాటు సర్వం కోల్పోయిన ముంపు బాధితుల సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తెచ్చే విధంగా దృష్టి పెట్టడంతోపాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పథకాలతో పాటు పేదల వ్యక్తిగత పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డులు వర్తింపజేయనున్నట్లు చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆశీర్వదించాలని తన ప్రచారంలో గజ్వేల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కెసిఆర్ ,హరీష్ రావు దిష్టిబొమ్మల దహనం



**గజ్వేల్ ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి** టిఆర్ఎస్ పార్టీ ఇటీవల చేపట్టిన నిరసనకు వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధినేత కే చంద్రశేఖర రావు పాటు మాజీ మంత్రి హరీష్ రావు కేటీఆర్ రావుల దిష్టిబొమ్మలను దహనం చేశారు ఈ కార్యక్రమం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి సూచనలు మేరకు నిర్వహించబడింది గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గజ్వేల్ రామచంద్రం రేడ్డి ఈ కార్యక్రమాన్ని అహ్మదిపుర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టినట్లు తెలిపారు ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి ఆకుల ప్రభాకర్ మేర నరేష్,యూత్ అధ్యక్షుడు నరేష్ వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఫోన్ టాపింగ్ ద్వారా ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపార నేతలు ఫోన్లను అక్రమంగా నిఘ పెట్టి లబ్ధి పొందాలని ఆరోపించారు ప్రముఖ వ్యాపార నేతల నుంచి భారీ మొత్తలు వసూలు చేశారని ఇప్పుడు విచారణ ఎదురైనా సమయంలో మాత్రం తమకు సంబంధం లేదని కెసిఆర్ చెప్పడం దురదృష్టం కరమని విమర్శించారు ఫోన్ టాపింగ్ అధికారులు వీధిలో భాగమేనని తప్పుడు ప్రకటనలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మునుగోడు ఉప ఎన్నికలతో పాటు రాష్ట్రంలో జరిగిన వివిధ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ నాయకులు ఫోన్లను టాప్ చేసి టిఆర్ఎస్ లబ్ధి పొందారని అరోపించరు అధికార దుర్వినియోగాన్ని పాల్పడి ఇప్పుడు తప్పు చేయనట్లుగా మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ నేతలు అన్నారు చేసిన పాపానికి ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోవాల్సిదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చెప్పినట్లుగానే ప్రస్తుతం విచారణ జరుగుతుంది పేర్కొన్నారు విచారణ అనంతరం కెసిఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గ్రామ అధ్యక్షుడు అందోల్ నరసింహులు ,బాల్ గౌడ్,టేంట్ మల్లేశం, బోయిని రామచంద్రం,భోగ్రణ బాల్ రాజు గౌడ్, శిల్వేరి అంజా గౌడ్ బుచ్చిరెడ్డి, కొత్తపల్లి వెంకట్ గౌడ్ ఆర్మల రామచంద్రం కనకరాజు,సంతోష్ బిక్షపతి, బాలయ్య, నరేందర్ రెడ్డి,బాలకిష్ట రేడ్డి కుర్మ బిరయ్య , శ్రీనివాస్ రెడ్డి,కమ్మరి సత్తి, వైస్ ప్రెసిడెంట్ ఎర్ర కనకరాజు, నరేందర్, రెడ్డి,మంద మనొజ్,అజయ్, కుమార్, శశి గౌడ్ కనకరాజు, రాజు, స్వామి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 2వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమత సంతోష్



**గజ్వేల్ ఫిబ్రవరి 02 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోలి మమత సంతోష్ ఆదివారం రాత్రి వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్ళి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. గజ్వేల్ రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గజ్వేల్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రస్తుతం ప్రగతికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. వార్డు ప్రజలు అభివృద్ధిని కాంక్షించి, బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ప్రచారంలో పాల్గొన్న వారిలో కొల్గుర్ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి షేర్ పల్లి సర్పంచ్ అరుణ శ్రీనివాస్ రెడ్డి రఘుపతి రెడ్డి అత్తిలి రవి నరేష్ గౌడ్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి ప్రగాఢ సంతాపం



**గజ్వేల్ ఫిబ్రవరి 02 మన వార్త ప్రతినిధి** విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలను కోల్పోవడంపై గజ్వేల్ ఎక్సైజ్ సీఐ బ్రహ్మ నంద రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించి గంజాయి స్మగ్లర్ల దాష్టీకానికి బలైపోయిన నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ గజ్వేల్ ఎక్సైజ్ కార్యాలయంలో అశ్రు నివాళులు అర్పించిన గజ్వేల్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎమ్. బ్రహ్మ నంద రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, సాయి కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

## సిరిసిల్లలో జోరుగా బహుజన 'ఏనుగు' అడుగులు : అభ్యర్థులకు బీ-ఫామ్‌ల పంపిణీ



**మన వార్త ప్రతినిధి, సిరిసిల్ల, ఫిబ్రవరి 02:** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ (BSP) తన వ్యూహాలకు పదును పెట్టింది. సిరిసిల్ల మున్సిపల్ అభ్యర్థులకు పార్టీ అధికారిక ధ్రువీకరణ పత్రాలైన బీ-ఫామ్‌లను ఈరోజు ఘనంగా పంపిణీ చేశారు.ప్రజా సమస్యలే అజెండాగా పోరాడతాం,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర స్టేట్ సెక్రటరీ ఏనుగుందుల ఎంకన్న, కొమ్మాట అశోక్ జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ, బహుజనుల రాజ్యాధికారం కోసం అభ్యర్థులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎఅభ్యర్థులు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని సూచన.నీలి జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపు.సిరిసిల్ల పట్టణ అభివృద్ధిలో బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తామని నేతల స్పష్టీకరణ. సామాన్య ప్రజల గొంతుకగా నిలిచి, సిరిసిల్ల మున్సిపాలిటీలో గుణాత్మక మార్పు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఎఈ కార్యక్రమంలో నాగరాజు, మురళి, పార్టీ కార్యకర్తలు, అభ్యర్థుల అనుచరులు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.

## బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలి





**-గుగ్గిళ్ళ గ్రామ కార్యదర్శి, సర్పంచ్ వినతి పత్రం అందజేసిన...**
**-గుగ్గిళ్ళ బిజెపి నాయకులు...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 2(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలాన్నీ తిరిగి కరీంనగర్ జిల్లాలో బెజ్జంకి మండలాన్ని చేర్చాలని గుగ్గిళ్ల గ్రామ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మ రాజు, బూత్ అధ్యక్షులు చెప్యాల సాయిరాం గ్రామ బీజేపీ నాయకులతో కలిసి గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీధర్, గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వారి స్వార్ధ రాజకీయాల కోసం జిల్లాను విడదీసారని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే విడదీసారని తిరిగి బెజ్జంకి మండలానికి కరీంనగర్ జిల్లాల్లో కొనసాగించేందుకు కృషి చేయాలని గ్రామ పంచాయితీ కార్యలయంలో కార్యదర్శి, సర్పంచ్ కి గుగ్గిళ్ళ గ్రామ బిజెపి పక్షాన వినతిపత్రం అందజేసి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మరాజు,చెప్యాల సాయిరాం,పోలవేణి వెంకటేష్, కొత్తూరి శీను, పందిళ్ళ రమేష్, పోతురాజు, దుగ్యాని మోహన్ గ్రామ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏషియన్ క్రీడలకు ఎంపికైన మహమ్మద్ ముఫాజిల్



**శంకరపట్నం:ఫిబ్రవరి02(మనవార్త ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ముఫాజిల్ అహ్మద్ అనే యువకుడు కరీంనగర్ లోని అల్ఫోర్స్ జెనసెస్ట్ హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.క్రీడలపై ఉన్న ఆసక్తితో క్రీడలు ఆడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిసెంబర్ లో జరిగిన సీనియర్ నేషనల్ రాకెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచినందుకు రాకెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ అయ్యప్పన్ గోపాలకృష్ణ,ఏషియన్ క్రీడల్లో సెలెక్ట్ చేయడం జరిగింది.అంతేకాకుండా మే నెలలో భూటాన్ దేశంలోని కాట్మండు లలో జరిగేటువంటి ఫస్ట్ ఏషియన్ క్రీడల్లో పాల్గొంటారని తెలంగాణ రాష్ట్ర రాకెట్బాల్ అధ్యక్షులు బొంతల ప్రవీణ్ తెలిపారు.అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ముఫాజిల్ ను ఆల్ ఫోర్స్ జెన్ నెక్స్ట్ పాఠశాల యాజమాన్యం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సన్మానించారు.అతన్ని జిల్లావ్యాప్తంగా ప్రజలు అభినందించారు.

## రెండు గ్రామాల ప్రజల సమస్యను తీర్చిన

### గుగ్గిళ్ళ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం

**-కొబ్బరికాయ కొట్టి పునః ప్రారంభించిన సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య...**





**బెజ్జంకి, ఫిబ్రవరి 2(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ సుమారు 2000 మంది ప్రజల దాహార్తిని తీర్చే శుద్ధ జల కేంద్రం ( వాటర్ ప్లాంట్) గ్రామస్తులకు ఇబ్బందిగా మారింది.గ్రామపంచాయతీ ఆవరణలో గల వాటర్ ప్లాంట్ గత కొన్ని రోజుల నుండి శుద్ధ జల కేంద్రం నడవక ఈ యొక్క వాటర్ ప్లాంట్ నుండి గుగ్గిళ్ల, తిమ్మాయపల్లి గ్రామాల ప్రజలు ఈ యొక్క మినరల్ వాటర్ ని తాగుతుంటారు.గత కొన్ని రోజుల నుండి నడవకపోవడంతో వేరే గ్రామానికి వెళ్లి మినరల్ వాటర్ తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది. రెండు గ్రామాల గ్రామస్తుల నీటి కష్టాలను తెలుసుకొని,గుగ్గిళ్ల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పాటు అవడంతో సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య, ఉపసర్పంచ్,వార్డు ప్రజలు కృషితో మళ్లీ వాటర్ ప్లాంట్ సోమవారం గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య,వార్డు ప్రజలు గ్రామ ప్రజలతో కలిసి కొబ్బరికాయ కొట్టి పునః ప్రారంభించారు.మినరల్ వాటర్ పున ప్రారంభం చెసి మంచినీరు అందుబాటులోకి రావడానికి కృషిచేసిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి గుగ్గిళ్ల, తిమ్మాయపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ శంకర్ బాబు, చిట్టి లక్ష్మయ్య, దూసెట్టి తిరుపతిరెడ్డి, దుగ్యాని మోహన్, మైల బాలయ్య, లింగస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశనేతలే జైళ్లకు వెళ్లారు కేసీఆర్‌కు ప్రత్యేక హోదా ఏంటి?

**-చట్టం ముందు కేసీఆర్ దేవుడా..? భయముంటేనే రాస్తారోకోలు ర్యాలీలు...**
**-హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్ర విమర్శలు...**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 02 మన వార్త ప్రతినిధి** సిట్ విచారణలో భాగంగా ఆదివారం రోజున అధికారులు విచారణకు పిలువగా తప్పు చేయనప్పుడు భయమెందుకు అని వారి అనుచరులు రాస్తారోకోలు బైకు ర్యాలీలు చేయడమేంటని అన్నారు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి సోమవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ఏమైనా దైవాంశసంభూతుడా మానవాతీతుడా మహత్ముడా అని అన్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను చట్టాలకు అతీతుడిగా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.శిబుసొరేన్ జయలలిత లాలూ ప్రసాద్ యాదవ్ యడ్యూరప్ప వంటి దేశంలోని ప్రముఖ నాయకులే తప్పులకు జైళ్లకు వెళ్లినప్పుడు దుర్మార్గపు పనులు చేసిన ముఠాకు నాయకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్‌ను విచారణకు పిలిస్తే ఎందుకు భయపడుతున్నారని ఆయన నిలదీశారు. కేసీఆర్ తప్పు చేయలేదని అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు బైక్ ర్యాలీలు పెట్టి ప్రజలను రోడ్డెక్కించడం ఎందుకని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విభజన అనంతరం కేసీఆర్ ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని రంజిత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు ఆ అప్పుల భారం మోస్తూ ప్రజలకు పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ప్రజలకు సంక్షేమ పథకాలు విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుంటే అభివృద్ధిని జీర్ణించుకోలేని కేసీఆర్ ఆయన అనుచరులు ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. విచారణ ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక అక్రమాలు అవినీతి ఆరోపణలపై సీబీఐ ఈడీ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. నిజాలు బయటపడితే కేసీఆర్ పాలనలో జరిగిన దోపిడీ ప్రజల ముందు బయటపడుతుందని హెచ్చరించారు.ప్రజాస్వామ్యం అన్నింటినీ గమనిస్తోందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు మరోసారి రాజకీయ బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు. చట్టాన్ని తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా చివరికి న్యాయం గెలుస్తుందని కేసీఆర్ అయినా సరే చట్టం ముందు తల వంచక తప్పదని వీరమల్లు రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మున్సిపల్ లో సి పి ఐ అభ్యర్థులను గెలిపించండి




**గజ్వేల్ ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో సి పి ఐ గజ్వేల్ నియోజక వర్గం ఇంచార్జీ శివలింగు కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సి పి ఐ అభ్యర్థులను కౌన్సిలర్స్ గా గెలిపించాలని,అలాగే 9 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు ప్రజా సమస్యల పట్ల నిత్యం పోరాడుతూ ప్రజలకు అండగా సిపిఐ ఉంటుందని ప్రజలు సి పి ఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 7వ వార్డు మెట్టు శ్రీను, 9వ వార్డు శివలింగ కృష్ణ, 10 వ వార్డు పోతుల శంకరయ్య 13వ వార్డు గూడూరి యాదమ్మ పార్టీ నాయకులు పోచయ్య, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి స్వతంత్ర అభ్యర్థి...



**రామాయంపేట ఫిబ్రవరి 2 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుంది 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మహమ్మద్ ఇర్షద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ కు మద్దతునిస్తూ పార్టీ కండువా వేసుకున్నారు, పార్టీలోకి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీతోనే రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన వ్యక్తి మహమ్మద్ ఇర్షద్ కాంగ్రెస్ అభ్యర్థిగా మద్దతునిస్తూ పార్టీలోకి రావడం జరిగిందని. వారన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతునిస్తున్నానని రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ముందుంటానని 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, మహిపాల్ రెడ్డి, ఇర్షద్, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రంజిత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, దేవుని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# బీడీలు చేస్తూ వినూత్న ప్రచారం నిర్వహించిన చౌదరి చరిత...



**రామాయంపేట ఫిబ్రవరి 2 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా కోన సాగుతుంది బీఆర్ఎస్ అభ్యర్థిగా విద్యావంతురాలు చౌదరి చరిత తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతుంది ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని కోన సాగిస్తున్నారు, బీడీ కార్మికుల వద్దకు వెళ్లి బీడీలు చుడుతూ వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మంచి విద్యావంతురాలుగా ఉండి ఎన్నికల బరిలో నిలవడం జరిగిందని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, ఆదరించి గెలిపిస్తే అందరి కష్టంలో పాలు పంచుకుంటానని, మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో చంద్రపు కొండల్ రెడ్డి, సుప్రభాత రావ్, అల్లాడి వెంకటేష్, చౌదరి పృథ్వి రావు, దోమకొండ యాదగిరి, వినయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు

# అక్కపల్లి గ్రామంలో రసా బసగా మారిన గ్రామసభ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం మన వార్తా ప్రతినిధి ఫిబ్రవరి:02** అక్కపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో కొన్ని నిర్ణయాలు తీసుకొని బెల్టు షాపులపై నిషేధం గ్రామం నుండి బయటకు ఇసుక కానీ మట్టి కానీ తీసుకుపోరాదని గ్రామ సభలో తీర్మానం చేశారు ఎవరైనా అక్క పెల్లి నుండి బయట విలేజ్ లకు ఇసుక తరలించినట్టు ఎవరైనా చూసి చెబితే 5000 రూపాయలు పారితోషికం ఇస్తామని గ్రామసభలో తీర్మానం చేశారు ఇసుక తీసుకెళ్లిన వారికి 50. వేల రూపాయల జరిమానా విధించనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ మాదాసు ప్రవంతి బాబు ఉప సర్పంచ్ మందాటి బాబు. పాలకవర్గం గ్రామ పంచాయతీ సెక్రెటరీ పవిత్ర. గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంటనే క్షమాపనలు చెప్పాలి



**–బొప్పాపూర్ యాదవ సంఘం డిమాండ్...**

**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 02 :** రాచర్ల బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు ప్రెస్ మీట్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె పొట్టేలు బొమ్మను తగిలించి దహనం చేయడం యాదవుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. యాదవులకు చిహ్నం మైన గొర్రెను ఇలా చేయడం మా యాదవ సమాజాన్ని కించపరచడమే "మీ పార్టీ ఆదేశాల మేరకు మీరు చేయవలసింది ఏమిటో చేసుకోండి" కానీ గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న యాదవుల ఆత్మభిమానం దెబ్బతీసేలా గొర్రె పొట్టేలు బొమ్మ తగిలించి మీరు చేసిన చర్యలు సమంజసం కాదు అన్నారు. దిష్టిబొమ్మకు గొర్రె పొట్టేలు బొమ్మ తగిలించి దహనం చేయడం చాలా బాధాకరమని అన్నారు. యాదవులను చిన్నచూపు చూస్తే సహించేది లేదని అన్నారు. ఈ వేంటనే క్షమాపణ చెప్పాలి లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం ఈ కార్యక్రమం రాచర్ల బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ అదుపుతప్పి ఒకరికి గాయాలు



**శంకరపట్నం:ఫిబ్రవరి02(మనవార్త ప్రతినిధి)** టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ అదుపుతప్పి ఒకరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి(50) తన వ్యక్తిగత అవసరాల రీత్యా కాచాపూర్ నుండి కేశవపట్నం వెళుతుండగా మార్గమధ్యలో కేశవపట్నం ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ ఎదురుగా మోటార్ సైకిల్ అదుపుతప్పడంతో ఒక్కసారిగా శ్రీనివాస్ రెడ్డి మోటార్ సైకిల్ పై నుండి రోడ్డు మీద పడ్డాడు. దీంతో శ్రీనివాస్ రెడ్డి తలకు బలమైన గాయం తగిలింది. అది చూసిన స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రుని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ అండ్ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు పలికే కార్యక్రమం కార్యక్రమం




**–ముఖ్యఅతిథిగా సిరికొండ గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 2** సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ& పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు పలికే కార్యక్రమం అత్యంత ఘనంగా,ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఇది ఒక మధురమైన మైలురాయిగా నిలిచే కార్యక్రమంగా అందరి హృదయాలను ఆకట్టుకుంది. ఈ వీడ్కోలు సమావేశానికి గ్రామ సర్పంచ్ మల్లెల సాయిలు గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల& కళాశాలలో విద్యనభ్యసించడం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఇక్కడ పొందిన జ్ఞానం, అనుభవం వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థ విద్యార్థులను కేవలం పరీక్షలకే కాకుండా జీవిత సవాళ్లను ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధారించుకుని కష్టపడి చదివితే తప్పక విజయాన్ని సాధిస్తారని హితవు పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. ఉప సర్పంచ్ శోభన్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్ళినట్లయితే తాను అనుకున్న గమ్యాన్ని చేరుకోగలరని కావున ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని విద్యార్థుల సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,పాటలు, ప్రసంగాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా విద్యార్థులు చెప్పిన మాటలు, వారి జ్ఞాపకాలు సభికుల హృదయాలను తాకాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయిలుగారు,ఉప సర్పంచ్ శోభన్ గారు, వార్డ్ నెంబర్ మోహన్, యువ నాయకుడు రాము, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వవేదికలపై రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు



**– సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే: కవ్వంపల్లి...**

**శంకరపట్నం:ఫిబ్రవరి02(మనవార్త ప్రతినిధి)** క్రీడలకు సంబంధించిన ఒలంపిక్ వంటి విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,,ఒలంపిక్స్ లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడిపోతున్నారని,ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్ లో పతకాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ లో దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాలసీలో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నదని,అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,తహసిల్దార్ సురేఖ,ఎస్ఐ శేఖర్ రెడ్డి,ఎంఈఓ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్,ఉప సర్పంచ్ విజయ్ కుమార్,పార్టీ నాయకులు గట్టు తిరుపతి గౌడ్,ఉప్పుగళ్ల మల్లారెడ్డి,గొట్టె మధు,రాయిని రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు ఉపాధ్యాయులు,యువకులు పాల్గొన్నారు.

# కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి



**ముస్తాబాద్ మన వార్త ఫిబ్రవరి 2** ముస్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజున బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో దేశంలో జరిగే కార్మికకర్ష కా పనిచేస్తే కార్మికుల జీవితాలతో చదరంగ మాడుతున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కార్మికులు కట్టు బానిసలుగా మారుతూ సంఘం పెట్టుకునే విధానం లేకుండా లేబర్ నాలుగు కోడ్ విభజించి చట్టాలన్ని రద్దుచేసి 1996 పోరాడి తెచ్చిన చట్టాలను ఆ చట్టాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ఈ నెల ఫిబ్రవరి 12 రోజున దేశవ్యాప్త సమ్మెకు సంసిద్ధం కావాలని కార్మికులకు అవగాహన చేస్తూ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు గీస బిక్షపతి ముస్తాబాద్ మండల గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్ బాలకిషన్ దేవయ్య చుంచు దేవయ్య శంకర్ నరసింహులు బాలయ్య సుంచు శంకర్ భవనిర్మాణ కమిటీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

## ఏ.ఎస్. రావు నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన ప్రతినిధులు

**కాప్రా, ఫిబ్రవరి 02** డా. ఏ.ఎస్. రావు నగర్ కాలనీకి చెందిన నివాసులు, స్థానిక నాయకులు సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక శాసన సభ్యులు లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న ముఖ్య సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు మౌలిక వసతుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా హుడా పార్క్ సమీపంలో ప్రజల అవసరాల కోసం టాయిలెట్ల నిర్మాణానికి జీహెచ్ఎంసీ ద్వారా స్థలం కేటాయించాలని, డా. ఏ.ఎస్. రావు నగర్ ప్రవేశ ద్వారం□4 వద్ద పాదచారులు, వాహనాల భద్రత కోసం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రవేశ ద్వారం□3 జంక్షన్ వద్ద అన్ని వైపులా జీబ్రా లైన్లు, స్టాప్ లైన్లు మార్కింగ్ చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన అంశంపై వెంటనే డిప్యూటీ కమిషనర్ ని ఫోన్ ద్వారా సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కాలనీ నివాసులతో డిప్యూటీ కమిషనర్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగిలిన సమస్యలపై సంబంధిత అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి, త్వరితగతిన పరిష్కారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి, అలాగే ఈ సమావేశాన్ని సమన్వయం చేసిన సోమశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగట్టు జాతీయ రహదారిపై గ్రామస్తుల ఆందోళన



**శంకరపట్నం:ఫిబ్రవరి02(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో జాతీయ రహదారిపై గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాడ సుజాత–రాజిరెడ్డి,ఉప సర్పంచ్ వెంగళ విజేందర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు,, గ్రామపంచాయతీ కార్యాలయం లోలెవల్లో ఉండటంతో కనిపించక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే స్మశానవాటికకు దారి లేకపోవడం,ఊర్లోకి వెళ్లేందుకు యూ టర్న్ లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి నెలకొందని,స్కూల్ నుంచి గ్రామపంచాయతీ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు నీరు నిలిచిపోతోందని తెలిపారు. ఎన్హెచ్–హైవే అధికారులు స్పందించి యూ టర్న్,డ్రైనేజీ,గ్రామ ప్రవేశ మార్గం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్ నని చెప్పి డబ్బులు వసూలుకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు...



**నార్సింగి ఫిబ్రవరి 2 ( మన వార్త ప్రతినిధి)** తాను మాజీ నక్సలైట్ నని బెదిరించి డబ్బులు వసూళ్లకు ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం కూర్మ శ్యామ్ కుమార్ అలియాస్ టవర్ సాంబ అలియాస్ కంకణాల రాజి రెడ్డి అలియాస్ సాంబ మూర్తి బర్మా క్యాంప్ వాస్తవ్యుడు, ఇతని ప్రస్తుత నివాసం సన్యాసి బస్తీ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సాంబ మూర్తి సోమవారం ఉ దాదాపు 9:30 గం లకు నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ నివాసానికి వెళ్లి తాను మాజీ నక్సలైట్ నని తనకు ప్రముఖ మాజీ నక్సలైట్ లతో పరిచయాలు ఉన్నాయని అన్నాడు. ప్రస్తుతం తాను మరో పది మంది నక్సలైట్ లతో కలిసి తాండూరు అటవీ ప్రాంతానికి వెళుతున్నానని దారి ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సర్పంచ్ భర్త మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్ ఇంటి వద్ద లేకపోవడం తో మల్లేశ్ కుమారుడి ఫోన్ తో మల్లేశ్ తో మాట్లాడి విషయాన్ని తెలిపి డబ్బులు అడిగాడు. ఆకుల మల్లేశ్ గౌడ్ తాను ఇంటికే వస్తున్నానని, కొద్ది సేపు వేచి ఉండాలని అన్నారు. అట్నుంచి ఉ. 10 గం లకు సాంబ మూర్తి నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి రాజేందర్ తో సర్పంచ్ తో చెప్పినట్లుగా చెప్పి డబ్బులు కావాలని డిమాండ్ చేశాడు. అనుమానం కలిగిన ఉప సర్పంచ్ తన దగ్గర ప్రస్తుతానికి నగదు లేదని, మెయిన్ రోడ్ పై ఉన్న ఏటీఎం వద్ద వేచి ఉండాలని, తాను వచ్చి డబ్బుకు తీసు ఇస్తానని అన్నాడు. ఒప్పుకున్న సాంబ మూర్తి ఏటీఎం వద్దకు వెళ్ళాడు. సాంబ మూర్తి వ్యవహారం పై అనుమానం కలిగిన రాజేందర్ రెడ్డి తన పరిచయతుడికి ఫోన్ చేసి విషయాన్ని తెలుపగా, సదరు వ్యక్తి రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్ కు సమాచారం అందించారు. సీఐ విషయాన్ని నార్సింగి ఎస్ఐ బీమరి సృజన కు తెలుపగా ఎస్ఐ సిబ్బంది తో పాటు ఏటీఎం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సాంబ మూర్తి ని అదుపులోకి తీసుకున్నారు. సర్పంచ్ భర్త మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్, ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.

## కొడిమ్యాలలో ప్రారంభమైన సీఎం కప్' క్రీడలు



**కొడిమ్యాల: ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి**కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూప స్థానిక కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులు పల్లె నుండి ప్రపంచ స్థాయికి ఎదిగేందుకు సీఎం కప్పు ప్రభుత్వం నిర్వహిస్తుందని వారు పేర్కొన్నారు కొడిమ్యాల మండల స్థాయిలో నిర్వహించే క్రీడల్లో గెలుపొందిన విజేతలు జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం వాలీబాల్ కబడ్డీ కోకో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈ స్వరూప సర్పంచ్ జీవన్ రెడ్డి, ఎఎంసి మల్యాల వైస్ చైర్మన్ కొండూరు రాజేష్ , ఉపసర్పంచ్ గుర్రం నరసయ్య గౌడ్, వార్డు మెంబర్లు శ్రీజ, శ్రీనివాస్, మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి బూట్ల రాజామల్లయ్య, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర ,తదితరులు పాల్గొన్నారు

## పూల మొక్కలు నాటిన సర్పంచ్ ప్రియా నాయక్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 2 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ గ్రామంలో దుర్గామాత దేవాలయం వద్ద స్థానిక సర్పంచ్ ప్రియానాయక ఆధ్వర్యంలో మొక్కలు నాటారు, నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత అందరం తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా నాయక్ తో పాటు ఉప సర్పంచ్ నరేష్ లైన్ మెన్ కనకయ్య కావేరి పరిశ్రమ హెచ్ఆర్ ఓం ప్రకాష్ పంచాయతీ కార్యవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి దగ్ధం



**–13 మందిపై కేసు నమోదు...**

**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 02 :**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపురం గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు గొర్రె తలకాయ పెట్టి అవమానపరిచి దగ్ధం చేసిన కేసులో 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి, తెలిపారు,రాజన్న బొప్పాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, దిష్టి బొమ్మకు గొర్రె తలకాయ పెట్టి దగ్ధం చేసి గొల్ల కురుమ యాదవులను అవమాన పరిచినారని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినారని ఏఎంసి డైరెక్టర్, ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్, ఆధ్వర్యంలో యాదవ సంఘానికి చెందిన ప్రతినిధులు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు,వారి ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ శివరాంరెడ్డి, ఇల్లందుల శ్రీనివాసరెడ్డి, మొడుసు దేవా రెడ్డి , ల్యాగల సతీష్ రెడ్డి, బొమ్మన వేని సత్యం, ఇర్ఫాన్, అశ్వక్ , బుర్రవేణి నాగరాజు , శ్రీధర్ ముత్యాల చంద్రారెడ్డి, నీరటి రాజు, మొడుసు రజినీకాంతు,లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు

## కేశవపట్నంలో ఎరువుల దుకాణాలు తనిఖీ

**–ప్రభుత్వ ప్రమాణాలు పాటించాలి:జిల్లా వ్యవసాయ అధికారిని–భాగ్యలక్ష్మి...**

**శంకరపట్నం:ఏప్రిల్02(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నంలోని ఎరువుల దుకాణాలను



సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,కచ్చితంగా ప్రభుత్వ ప్రమాణాలను పాటించాలని ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు కావాల్సిన ఎరువులను అందించాలని డీలర్లకు సూచించారు.లైసెన్సు,స్టాక్ బోర్డు, ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు.ఎరువుల స్టాక్ రిజిస్టర్,బిల్లు బుక్కులను పరిశీలించారు.ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.ఆమె వెంట ఏఈఓ స్రవంతి ఎరువుల దుకాణదారులు,రైతులు ఉన్నారు.

## పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం అంటున్న కడ్తాల్ మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి ఫిబ్రవరి 2 మన వార్తా ప్రతినిధి** మృతుడు కొర్ర గుండియా కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం కడ్తాల్ మండల కేంద్రంలోని హనుమాస్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జంబల్ద బావి తండా కు చెందిన కొర్రగుండియా రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం హనుమాస్ పల్లి సర్పంచ్ శీను నాయక్ ద్వారా తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కొర్ర గుండియా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అండగా నిలిచి అధైర్య పడవద్దని ధైర్యం చెప్పి ఏలాంటి అవసరం ఉన్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తన ట్రస్ట్ ద్వారా తక్షణసాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే హనుమాస్ పల్లి సర్పంచ్ శీను నాయక్ తమ వంతు సహాయంగా 2000 రూపాయలు మృతుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కడ్తాల్ జెడ్పీటిసి దశరథ్ నాయక్ అండగా ఉండి ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు మృతుని కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్ ప్రియా రమేష్ ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డ్ సభ్యులు దేవుల నాయక్ ప్రశాంత్ జగన్ గౌడ్ రేణుక శివ శాంతి కృష్ణ మల్లేష్ నాయకులు కుమార్ గౌడ్ పాండు రమేష్ ప్రేమ్ రామకృష్ణ సక్రు శివ శీను జగన్ చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**కల్వకుర్తి.ఫిబ్రవరి 2 మన వార్తా ప్రతినిధి** 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి కేరాఫ్ రమాకాంత్ రెడ్డి ప్రచార జోరు పెంచారు ఆదివారం నాడు వార్డులోని పలు కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గా లలిత వెంకట్ రెడ్డి ఇంటింటిప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రమాకాంత్ రెడ్డి ఓటర్లను నేరుగా కలుసుకొనిహస్తంగుర్తుకుఓటువేసిగెలిపించాలని అభ్యర్థించారు. 16వ వార్డు కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ కాలనీలలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు వచ్చాయని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అధికార పార్టీకే ఓటు వేసి గెలిపిస్తామని తెలియజేశారు. కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన చేస్తున్న సీ.ఎం.రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుచేసిప్రజలవిశ్వాసంగెలుచుకుందని గుర్తుచేశారు. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి,మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 16వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, 16వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ క్రీడలో ఛాంపియన్ గా నిలిచిన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు





**మధిర, ఫిబ్రవరి2( మన వార్త )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీలు ఓపెన్ క్యాటగిరి గర్ల్స్ కబడి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ గా నిలిచి నియోజకవర్గస్థాయికి ఎంపిక అయినారు ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు మాట్లాడుతూ...విద్యార్థులు విద్యతో పాటు అన్నీ రంగాలలో ముందు ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని కావున విద్యార్థులు మున్ముందు కూడా ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుచుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. చందు, వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పిడి & పీఈటి ప్రవీణ్ మరియు కరిష్మా , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ కాలనీలో 20వవార్డులోస్వతంత్ర అభ్యర్థిగాసాతూరి కృష్ణవేణి



**కల్వకుర్తి ఫిబ్రవరి 2 మన వార్తా ప్రతినిది** భారీమెజారిటీతో గెలిపిస్తామని అంటున్న ఇంద్రానగర్ 20 వ వార్డ్ కాలనీ వాసులు కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గా సాతూరి కృష్ణవేణి కౌన్సిలర్ గా పోటీ చేయడం జరుగుతుందని తనకు ఎలాంటి ఒత్తిడిలేదనితనస్వతంత్రంగా20వార్డులోపోటీచేయడంజరుగుతుందని ఇంద్రానగర్ 20వ వార్డులో గత కౌన్సిలర్లుగా పనిచేసిన వ్యక్తులు ఇంద్రానగర్ 20వ వాడ అభివృద్ధి చేయలేదని తను ఇందిరానగర్ కాలనీకి చెందిన వ్యక్తినని కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చితనగెలుపుకోసంముమ్మరప్రచారంచేపడుతున్నారనీ. ఇంద్రానగర్ 20వ వార్డ్ కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఏ పదవిలేకుండారుద్రమదేవి. ఝాన్సీ లక్ష్మీబాయి వీర నారులు ధైర్యం చేసి ఏ విధంగా అయితే ఒంటరి పోరాటం చేసి గెలిచారో ఆ విధంగా ఇంద్రానగర్ కాలనీకి చెందిన స్వతంత్ర అభ్యర్థి సాతురి కృష్ణవేణి పోటీ చేస్తుందని తెలిసి తమ మద్దతు ఇవ్వడమే కాక ఆమెతో తిరిగి ప్రచారం చేశామని ఆమెను భారీమెజారిటీతోగెలిపించుకుంటామని కాలనీవాసులు అన్నారు. ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డులో ప్రతిరోజు గడప గడప నుండి ముందుకు వచ్చి సపోర్ట్ చేస్తున్నామని త్వరలో కాబోయే కౌన్సిలర్ ఎలక్షన్ లో 20వ వార్డు కాలనీ స్వతంత్ర అభ్యర్థి సాతూరి కృష్ణవేణిని భారీ మెజారిటీతో గెలిపించి గెలిపే కానుకగా ఇస్తామని ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డు కాలనీవాసులు మీడియాతో వివరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి సాతూరి కృష్ణవేణి మాట్లాడుతూ ఇంద్రానగర్ 20వ వార్డు కాలనీ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఇంద్రానగర్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకు వెళ్తానని సమస్యలపై తన పోరాటం ఆగదని ఇంద్రానగర్ కాలనీలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తమ ముందుండి ఆ సమస్య పరిష్కరిస్తానని ఇంద్రానగర్ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగాముందుకువచ్చితమవెంటతిరుగుతున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఇంద్రానగర్ 20వ వార్డు కాలనీవాసులు యువత.తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ భూ వివాదంలో ఉన్న స్థలానికి అల్వాల్ సర్కిల్ అధికారుల అనుమతులు..?




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఫిబ్రవరి 2 మన వార్త :** కుటుంబ భూ వివాదంలో ఉన్న స్థలాన్ని ఎవరూ కొనవద్దని కోర్టు ఉత్తర్వులు, సూచిక బోర్డులు ఉన్నప్పటికీ, అల్వాల్ సర్కిల్ అధికారులు ఆ స్థలంలో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని జొన్నబండ గ్రామం, సర్వే నంబర్20లో ప్లాట్ నంబర్లు 1, 2కు సంబంధించిన 737 గజాల స్థలంపై శోభారాణి అనే మహిళకు తన అన్న యాదగిరితో కుటుంబ వివాదం కొనసాగుతోంది. ఈ వివాదానికి సంబంధించి శోభారాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసులు కూడా నమోదు అయ్యాయి. భూమిపై కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని స్పష్టం చేస్తూ, స్థలంలో సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు సామాజిక వర్గానికి చెందిన కుటుంబ భూ వివాదం కోర్టులో ఉండగానే, భూమిపై ఉన్న కోర్టు సూచిక బోర్డును తొలగించి, ఆ స్థలాన్ని ఎలా కొనుగోలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. వివాదాస్పద భూమిని కొనుగోలు చేసిన వారెవరైనా సరే, వారిపై కఠిన చర్యలు తీసుకుని, మంజూరైన అనుమతులను వెంటనే రద్దు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అలాగే, ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ అంశంపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే, రాష్ట్ర మరియు జాతీయ ఎస్సీ కమిషన్, డీజీపీ, ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేస్తామని బాధితులు హెచ్చరించారు.

## శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక...



**పెబ్బేరు.ఫిబ్రవరి02 (మన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పిలుపుమేరకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో శాలివాహన కుమ్మర సంఘం పెబ్బేరు గౌరవ సలహాదారుడు సూర్యవంశం పరుశరాముడు, సూర్యవంశం నాగన్న,మండల అధ్యక్షుడు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సూర్యవంశం శేఖర్, ఆంజనేయులు, అధ్యక్షులుగా సూర్యవంశం శివ,ఉపాధ్యక్షులు సూర్యవంశం. వెంకటస్వామి,రఘువర్ధన్, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం ఎల్లస్వామి, కోశాధికారి సూర్యవంశం చంద్రమోహన్,యూత్ అధ్యక్షులు సూర్యవంశం కర్ణ, ఉపాధ్యక్షులు సూర్యవంశం దశరథ,ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశం పరంధాములు, కోశాధికారిగా సూర్యవంశం ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు శివ మాట్లాడుతూ... శాలివాహన కుమ్మర వృత్తులను ప్రభుత్వం గుర్తిస్తలేదు.కాబట్టి మన కుల బంధువులందరూ ఐక్యతగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన వృత్తికి సంబంధించిన సామాగ్రి బీసీ కార్పొరేషన్ లోన్లు ప్రతి ఒక్కరికి అందేలా పోరాడుతామని అన్నారు.కార్యక్రమంలో రాముడు,వెంకటేశ్వర్లు,జనార్ధన్,తిక్కన్న,భరతుడు,వెంకటయ్య,శేఖర్,ఆంజనేయులు,భాస్కర్,వెంకటేష్,మహేష్,రమేష్,రాజు,రాముడు తదితరులు పాల్గొన్నారు

## అభ్యంతరాల పరిష్కారంలో నిబంధనలు పాటించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 02 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్




**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 02 (మన వార్త ప్రతినిధి):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని 17 కోట్ల రైతులు నిరాశపరిచిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. దేశ రైతాంగం నిరంతరంగా చేస్తున్న డిమాండ్ల పట్ల ఏమాత్రం స్పందన కేంద్ర బడ్జెట్ లో వ్యక్తం కాలేదని, కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి, గ్రామీణ అభివృద్ధికి కేవలం 13 శాతం నిధులను మాత్రమే కేటాయించటం జరిగిందన్నారు. గుప్త పెట్టుబడిదారుల కోసం పారిశ్రామిక రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి ఇవ్వలేదని, దేశ వ్యాప్తంగా శ్రమిస్తున్న రైతులకు వారి అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని తెలిపారు. దేశ రైతాంగం లేవనెత్తిన డిమాండ్ల పట్ల కేంద్ర బడ్జెట్లో ఊసు లేకపోవటం శోచనీయమన్నారు. రైతులను ముఖ్యంగా చిన్న సన్న కారు, మధ్యతరగతి రైతులను మరింతగా దెబ్బతీయటానికి ఉద్దేశింప బడిన బడ్జెట్ అని ధ్వజమెత్తారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా చిన్నా కారు, సన్నా కారు రైతుల ఆర్థిక స్తోమత పెంచటానికి చర్యలు తీసుకుంటామని చెప్పటం దారుణమైన మోసమని తెలిపారు. 15 కోట్ల మంది రైతాంగానికి ఉపయోగపడే ఏ ఒక్క చర్య తీసుకోలేదని ఆరోపించారు. బడ్జెట్ ప్రసంగంలో నిర్మల సీతారామన్ చెప్పినట్లు 7 శాతం అభివృద్ధితో దేశం ముందుకు వెళుతుంటే మానవ అభివృద్ధిలో మన దేశం 2 వందల దేశాలలో 138వ స్థానంలో ఎందుకు ఉందని ప్రశ్నించారు. జాతీయ స్థూల ఉత్పత్తిలో రైతుల వాటా 17 శాతమని, రైతులు తమ వాటాగా దేశ సంపదకు శ్రమిస్తున్నారని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడానికి ఏమాత్రం రాజకీయ సంకల్పం లేదని, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసుకుంటూ, కేవలం రాజకీయ అధికారాన్ని కాపాడుకోవడానికి మాత్రమే పాలకుల విధానాలు ఉన్నాయని విమర్శించారు. రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## మోలుగూరి సదయ్య గడపగడప ప్రచారం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగా జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలో 8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విద్యావంతుడు, న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోలుగూరి సదయ్య పోటీలో నిలుస్తు, 8వ వార్డు పరిధిలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ఏరియా మారుతి నగర్ లో సోమవారం గదలగడప ప్రచారం చేసారు.ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామిశెట్టి రమేష్, పొనగంటి రవీందర్, మడిపల్లి అశోక్, రాచపల్లి రమేష్, భాస్కర్, గుల్లి జపాన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పైన సబ్సిడీని తగ్గింపును వ్యతిరేకించండి



**ములుగు జిల్లా ఫిబ్రవరి2 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్. ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బానోతు నారాయణ సింగ్ ములుగు మండల ఉపాధ్యక్షుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నిండు పార్లమెంటులో ఆర్థిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కీలకమైన ఎరువుల పైన 4.47% సబ్సిడీ తగ్గించడాన్ని ములుగు జిల్లా రైతాంగం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మూల్య నక్క పైన తాటిపండు పడ్డ చందంగా రైతులు వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎరువుల పైన ఆహారం ఇంధనం పైన నాలుగు పాయింట్ 47 శాతాన్ని తగ్గించడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి అవసరమయ్యే ఎరువులు పురుగుమందులు డీజిల్ మరియు కూలి రేట్లు పెరిగి అతివృష్టి అనావృష్టి గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఎరువుల పైన సబ్సిడీ ఎత్తేయడం దుర్మార్గమని ఈ సబ్సిడీ తగ్గింపుకు వ్యతిరేకంగా రైతాంగం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల ఉపాధ్యక్షులు బానోతు నారాయణ సింగ్ జేరిపోతుల. పైడి బాబు. భూక్య హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకలు




**మందమర్రి, ఫిబ్రవరి 02 (మన వార్త ప్రతినిధి):**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజులు పని కల్పించే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. పేదరికాన్ని తగ్గించి, జీవనోపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వ ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులైన వారికి జాబ్ కార్డుల ద్వారా పని కల్పించి, వేతనాలు సమయానికి చెల్లించడం జరుగుతుందన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రావు, ఈజీఎస్ ఏపీవో నవీన్, ఆదిల్ పేట సర్పంచ్ నిండుగురి పున్నం, ఈసీ మధు, టిఏ లు రాజమల్లు, కుమార్, రఘు, కాంగ్రెస్ నాయకులు ఓడ్నాల కొమురయ్య, గందె రామ్ చందర్, జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు లింగాల రాజేందర్, ఎస్ శంకరయ్య, బాబురావు, పుస్తే రవికుమార్, సీఈవో సాగర్ లు పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...



**-ఒకటవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ లావణ్య...**

**రామాయంపేట ఫిబ్రవరి 2 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీల ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు, ఒకటో వార్డులో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి మున్సిపల్ ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి గజవాడ నాగరాజు సరాఫ్ యాదగిరి లు ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదరించి ఆశీర్వదిస్తే మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఆమె తెలిపారు, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రామాయంపేట మున్సిపాలిటీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని రామయంపేట మున్సిపాలిటీలోని 12 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని వారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని వారన్నారు. ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా కదిలి వస్తున్నారు, లావణ్య నాగరాజు విజయం ఖాయమని వారు తెలిపారు.

## జనసేన అభ్యర్థులకు బీఫారం అందజేసిన నాయకులు..



**జమ్మికుంట/హుజురాబాద్,ఫిబ్రవరి02(మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులకు జనసేన పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కే సాగర్ సూచన మేరకు బి ఫాం అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్,దేవి శ్రీనివాస్ గట్టు నారాయణ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా కష్టపడి పనిచేసి, గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె మహేష్ గౌడ్, దేవి శ్రీనివాస్ ,గట్టు నారాయణ, అజయ్, రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం: మంత్రి సీతక్క



**-కేటీఆర్ నీ దురహంకారం తగ్గించుకో...**

**-ప్రతిపక్షాలపై నిప్పులు జరిగిన మంత్రి సీతక్క...**

**ములుగు పిబ్రవరి 2 మనవార్త** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు, కొందరు స్వాములు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచే ఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని, అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు ఈసారి మాస్‌తో పాటు క్లాస్, సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్ నరేటివ్‌ను సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు,పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు. సమ్మక్క-సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

## రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ సర్వసభ్య సమావేశం చైర్మన్ దాసరి రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ జమ్మికుంట శాఖ ఇన్ని రోజులు ఏఐఆర్ఎఫ్ అనుబంధంగా ఉన్నది, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంస్థ నుండి విడిపోయి ప్రస్తుతం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కు అనుబంధంగా మారుటకు అందరూ సభ్యుల ఆమోదంతో ఈ సంస్థలో చేరడం జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా టీ వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శిగా ఎస్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా డి సారంగపాణి, ఎస్ రాజయ్య,కోశాధికారిగా టీ విద్యాసాగర్, ఉప కోశాధికారిగా ఎండి ఖాదర్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..



**ముస్తాబాద్, మన వార్త ఫిబ్రవరి 2** ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బంధంగా జరుగుతున్న విచారణ నీ మీ కుటీల ప్రయత్నాలతో అడ్డుకోవాలని చూడొద్దు అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు బయట పడుతున్న కొద్ది బి ఆర్ ఎస్ నాయకులు బెంబేలెత్తుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్,మాజీ సర్పంచ్ మట్ట రమణ రెడ్డి,వార్డు సభ్యులు రంజాన్ నరేష్, ఆరుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు..



**ఇల్లందకుంట,ఫిబ్రవరి 02 ( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు పోటీలు నిర్వహించారు.వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లంతకుంట, ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, ఖో ఖో లో సిరిసేడు జట్టు మొదటి విజేతగా, ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో, కబడ్డీలో ఇల్లందకుంట మొదటి స్థానం, మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్,తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల-కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ సి జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

## నేడు ముడు గంటల లోపల ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ..




**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ లు వేసిన అభ్యర్థులు నేడు మంగళవారం మధ్యాహ్నం 3గంటల వరకు ఉపహరించుకునేందుకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు ఈ రోజు మధ్యాహ్నం 3గంటల లోపు పలు పార్టీల పేరున నామినేషన్ వేసిన వారు మున్సిపల్ కార్యాలయంలో బిఫాం సమర్పించాలని ఆయన అన్నారు. నామినేషన్ ఉపసంహరించుకునే వారు మధ్యాహ్నం 3గంటల లోపు ఉపసంహరించుకోవాలని తెలిపారు. తిరస్కరించిన మూడు నామినేషన్లు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆమోదించినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఒకరు ఉపసంహరణ చేసుకున్నట్లు చెప్పారు. మొత్తము అభ్యర్థులు 209 కాగా, ఈ రోజు మధ్యాహ్నం తరువాత నామినేషన్ వేసిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని తెలిపారు.

## మల్లికార్జున దేవాలయ నిర్మాణానికి ఎన్నారై ఆర్థిక సహాయం



**చందుర్తి, ఫిబ్రవరి 2, మన వార్త.**చందుర్తి మండల కేంద్రం లో నిర్మిస్తున్న మల్లికార్జున దేవాలయానికి మండలానికి చెందిన ఎన్నారై మోతె బాబు కూతురు వైష్ణవి చేతుల మీదుగా 1,11116 ఆలయ కమిటీ కి సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎన్నారై మోతె బాబు మాట్లాడుతూ, దేవాలయ నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ నంతరించుకుంటుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తి తిరుపతి, గుగ్గిల్ల గంగాధర్ , మోతె రాములు,మోతె వేంకటేశ్,స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ నిర్మాణానికి భూ సేకరణ చేయండి



**-బోడ గుట్ట లో సుమారు 54 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటుంది...**

**-స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్...**

**చందుర్తి, ఫిబ్రవరి 2, మన వార్త.**రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో 200 కోట్ల వ్యయంతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైనట్లు, నిర్మాణానికి ప్రభుత్వ భూమి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ కోరారు. చందుర్తి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చందుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పలు అంశాలను చర్చించారు. చందుర్తి బోడగుట్ట ప్రాంతంలో సుమారు 54 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటుందని, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ నిర్మించినట్లయితే అభివృద్ధిలో వెనుకబడిన చందుర్తి మండలానికి న్యాయం చేకూరుతుందని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చందుర్తి అంబేద్కర్ బస్టాండ్ వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయానికి తరలివెల్లి బోడగుట్ట 442 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూములను గుర్తించి హద్దులు ఏర్పాటుచేసి నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బడులను బ్రతికించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మట్కం మల్లేశం, గొల్లపల్లి రేచల్, హరిబాబు, తోట శ్రీనివాస్, మర్రి రమేష్, లింగంపల్లి జమున- మదన్, నేరెళ్ల రాజేందర్, అత్తెన పద్మ- రాజయ్య, తదితరులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిత్యం సాధన చేయాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -02 (మన వార్త)** పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని.. విజయం సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హావర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ప్రణాళిక ప్రకారం శివరాత్రికి వసతులు కల్పించాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 02 (మన వార్త)**మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెలహా14, 15, 16హాతేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీహాహాఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు,హానిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్,హాజిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాహా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద,హాపార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో హాతాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు అల్పాహారం చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నాంపల్లి వద్ద భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్ల కల్పనకు ఇద్దరు అధికారులను నియమించామని వివరిం చారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్థక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. వేములవాడలో లాడ్జ్ లలో అద్దెలు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జాతరలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగిం చకుండా చూడాలని,హాక్యూ లైన్ల వద్ద తాగునీటిని స్టీల్ గ్లాస్ లలో ఇవ్వాలని సూచించారు. వృద్ధులు,హాదివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.హాజాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. వచ్చిన భక్తులు దర్శనం, క్షేమంగా వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జాతరకు సంబంధించిన పనులన్నీ రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర, స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో అందిస్తారని వెల్లడించారు. సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి,హాఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నోడల్ అధికారులకు పలు సూచనలు...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -02 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సర్వీస్ ఓటర్లు, పీడీ ఓటర్లు, పోలింగ్ రోజు విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిరిసిల్ల, వేములవాడలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా



ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ పై ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఎవరికి ఇవ్వచు.. దానికి ఏ ఏ ఫామ్ లు ఇవ్వాలి.. మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్, సిబ్బంది, పోలీసుల పహరా తదితర అంశాలపై సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణ తదితర అంశాలపై ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, లక్ష్మీరాజం, జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర 7950 /-



**జమ్మికుంట,ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారం రూ 7,950 పలికింది.35 వాహనాలలో 268 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 7,700, కనిష్ట ధర రూ. 7300 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.క్రయవిక్రయాలు మార్కెట్ చైర్ పర్సన్ స్వప్నా సదానందం పరిశీలించారు.

# గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు



**గజ్వేల్ ఫిబ్రవరి 02 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగం గా పట్టణం లోని పలు వార్డుల్లో ప్రచారం లో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సీట్ విచారణ పూర్తి అవ్వాలని దోషులను జైలుకు పంపాలని కోరుతున్న.తప్పు చేసినోడు తనయుడు అయిన తనయి అయిన జైలుకు పంపుతా అని జూన్ 2014 లో కేసీఆర్ శాసన సభలో మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ ఆ మాటలు కేసీఆర్ కూడా వర్తిస్తాయి.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమి లేదు.పాత ఆయన గజ్వేల్ కు గడ అని పేరు పెడితే కొత్త ఆయన కొడంగల్ కు కుడ అని పేరు పెట్టిండు తప్ప ఇతర నియోజకవర్గాల ఆర్థిక స్థితిగతులలో మార్పు లేదు. పాత ఆయనకు 10 సం. సోయి లేకుంటే కొత్తగా వచ్చిన ఆయనకు రెండు ఏండ్లు గా సోయి లేదు.కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను విమర్శించే మూర్ఖులు అంత గుడ్డోళ్ళే . కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు సున్న అని ఒక్కొకరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నారు.ఒకే కుటుంబం నుండి ఒక్కొక్కరు ఒక తీరుగా మాట్లాడుతున్నారని ప్రజలు మీకు బండకేసి కొట్టినారు.ఒక దిక్కు కేటీఆర్ ఇంకో దిక్కు హరీష్ , కవితలు మాట్లాడుతున్నారు. కత్తి మీది కాదు నెత్తి మీది కాదు.కేంద్ర బడ్జెట్ లో దక్షిణ భారతదేశానికి 7 హై స్పీడ్ రైళ్లు కేటాయిస్తే అందులో హైదరాబాద్ కు మూడు హై స్పీడ్ రైళు కేటాయించిందని బావ ,బామ్మర్ది కి కళ్ళు కనిపిస్తా లేవ .పోయిన సారి బడ్జెట్ కంటే రైల్వే కు ఈ సారి 15 శాతం బడ్జెట్ ఎక్కువ కేటాయించారు. ఈ సారి బడ్జెట్ లో తెలంగాణకు సున్న అని చెప్తున్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి చూడాలి పోయిన సారి బడ్జెట్ కంటే ఈ సారి 13 వందల కోట్ల రూపాయలు డెవలేషన్ ఫండ్స్ అని ఒకే ఒక ఖాతాలో మోడీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ నలగామ శ్రీనివాస్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ బండారు మహేష్ సురేష్ బార్ అరవింద్ బిజెపి కార్యకర్తలు నాయకులు బిజెపి అభ్యర్థి కౌన్సిలర్లు పాల్గొన్నారు

# పోషకాలతో నిండిన ఆహారం పప్పు దినుసులు



**డెస్క్:** భారతీయ భోజన సంస్కృతిలో పప్పు దినుసులు అనివార్య భాగంగా కొనసాగుతున్నాయి. పప్పు, సాంబార్, కూరలతో కలిపి పప్పులు తీసుకునే అలవాటు తరతరాలుగా వస్తోంది. తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ఈ ఆహారం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అందరికీ ప్రధాన ప్రోటీన్ వనరుగా నిలుస్తోంది. రోజువారీ భోజనంలో పప్పులు ఉండటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సమతుల్యంగా అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్, ఫైబర్‌తో ఆరోగ్య రక్షణ పప్పు దినుసుల్లో అధిక ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కందిపప్పు, పెసరపప్పు, మసూర్పప్పు, శనగపప్పు వంటి వాటిలో శరీరానికి అవసరమైన అమినో ఆమ్లాలు లభిస్తాయని చెబుతున్నారు. ఇవి కండరాల బలం పెంచడంలో, శరీర శక్తిని నిలబెట్టడంలో సహాయపడతాయని సూచిస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయని వైద్యుల అభిప్రాయం.గుండె ఆరోగ్యం, షుగర్ నియంత్రణకు తోడ్పాటు పప్పు దినుసులు తక్కువ కొవ్వుతో ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి అనుకూలమని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో ఇవి సహాయపడతాయని, క్రమం తప్పకుండా పప్పులు తీసుకునే వారిలో గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో పప్పులు కీలక పాత్ర పోషిస్తాయని, అందుకే మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో పప్పులను ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ఎన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ పప్పులను సరైన మోతాదులో, సరైన విధానంలో వండుకుని తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికంగా నూనె, ఉప్పు వేసి వండితే ఆరోగ్య ప్రయోజనాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. పప్పులను నానబెట్టి వండడం, తక్కువ మసాలాలతో తయారు చేయడం జీర్ణక్రియకు మంచిదని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా కూరగాయలు, ధాన్యాలతో పాటు పప్పు దినుసులను చేర్చుకుంటే శరీరానికి సంపూర్ణ పోషణ లభిస్తుందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంట్లో పెంచుకునే మొక్కలు ఆరోగ్యం, ప్రశాంతతకు సహజ మార్గం



**డెస్క్:** నగర జీవనశైలిలో అపార్ట్‌మెంట్లు, మూసివున్న ఇళ్ల కారణంగా ప్రకృతితో అనుబంధం తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో ఇంట్లోనే మొక్కలు పెంచుకోవడం ఆరోగ్యం, మనసుకు ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో పచ్చదనం ఉండటం వల్ల వాతావరణం హాయిగా మారడమే కాకుండా, రోజువారీ ఒత్తిడి కూడా తగ్గుతుందని వారు పేర్కొంటున్నారు. చిన్న స్థలం ఉన్నా సరే, బాల్కనీ లేదా కిటికీ దగ్గర ఒకటి రెండు మొక్కలు పెంచుకోవడం మంచి అలవాటుగా మారుతుందని సూచిస్తున్నారు.ఆరోగ్యానికి మేలు చేసే మొక్కలు ఇంట్లో పెంచుకునేందుకు తులసి, మనీప్లాంట్, స్నేక్ ప్లాంట్, అలోవెరా వంటి మొక్కలు చాలా ఉపయోగకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తులసి గాలి శుద్ధి చేయడంలో సహాయపడుతుందని, అలోవెరా చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని సూచిస్తున్నారు. స్నేక్ ప్లాంట్ రాత్రి సమయంలో కూడా ఆక్సిజన్ విడుదల చేయడం వల్ల పడకగదిలో ఉంచేందుకు అనుకూలమని చెబుతున్నారు. ఈ మొక్కలు ఎక్కువ సంరక్షణ అవసరం లేకుండా సులభంగా పెరిగే ప్రత్యేకత కలిగి ఉంటాయని పేర్కొంటున్నారు.మనసుకు ప్రశాంతత, వాతావరణంలో మార్పు ఇంట్లో మొక్కలు ఉండటం వల్ల మనసుకు ప్రశాంతత కలుగుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. మొక్కలను చూసుకోవడం, నీరు పోయడం వంటి చిన్న పనులు మనసును ప్రశాంతంగా ఉంచి ఒత్తిడిని తగ్గిస్తాయని వారు పేర్కొంటున్నారు. ఉదయం లేవగానే పచ్చని మొక్కలను చూడటం మనసుకు సానుకూలతను కలిగిస్తుందని, ఇంట్లో సహజమైన ఉత్సాహం పెరుగుతుందని చెబుతున్నారు. పిల్లల్లో కూడా ప్రకృతి పట్ల ఆసక్తి, బాధ్యత భావం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.సరైన సంరక్షణతోనే పూర్తి ప్రయోజనం ఇంట్లో మొక్కలు పెంచుకోవాలంటే సరైన వెలుతురు, నీరు, గాలి అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా నీరు పోయడం లేదా వెలుతురు లేని చోట ఉంచడం వల్ల మొక్కలు పాడయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వారానికి ఒకసారి మట్టి సదలించడం, అవసరమైతే ఎరువులు వేయడం మంచిదని చెబుతున్నారు. సరైన సంరక్షణతో ఇంట్లో పెంచుకునే మొక్కలు ఆరోగ్యం, అందం, ప్రశాంతత మూడింటినీ అందించే సహజ సంపదగా మారతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆరోగ్యం, ఆధ్యాత్మికతకు ప్రతీక తులసి మొక్క



**డెస్క్ :** భారతీయ ఇళ్లలో తులసి మొక్కకు ఉన్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయంలో తులసిని కేవలం ఒక మొక్కగా కాకుండా పవిత్రమైన దైవస్వరూపంగా భావిస్తారు. చాలా ఇళ్లలో ప్రాంగణంలో లేదా బాల్కనీలో తులసి మొక్కను పెంచుతూ నిత్యం పూజలు చేస్తుంటారు. ఈ ఆచారం వెనుక ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్యానికి తులసి అందించే మేలు తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు పేర్కొంటున్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ సమస్యల నుంచి రోగనిరోధక శక్తి పెంపు వరకు తులసి ఉపయోగపడుతుందని చెబుతున్నారు. తులసి ఆకులను కషాయం రూపంలో తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని, శరీరంలో విషపదార్థాలు బయటకు వెళ్లేందుకు సహాయపడుతుందని నిపుణుల అభిప్రాయం. రోజూ పరిమితంగా తులసి ఆకులను వినియోగించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు.ఇంట్లో వాతావరణ శుద్ధిలో పాత్ర తులసి మొక్క ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. తులసి ఆక్సిజన్ విడుదల చేస్తూ, గాలిలోని హానికరమైన సూక్ష్మజీవులను తగ్గించడంలో ఉపయోగపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయని పేర్కొంటున్నారు. అందువల్ల ఇంట్లో తులసి మొక్క ఉండటం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.సరైన సంరక్షణతోనే పూర్తి ప్రయోజనంతులసి మొక్కను ఇంట్లో పెంచుకోవాలంటే రోజూ సరిపడా సూర్యకాంతి, తగినంత నీరు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా నీరు పోయడం లేదా వెలుతురు లేని చోట ఉంచడం వల్ల మొక్క వాడిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మట్టిని అప్పుడప్పుడు సదలించి, సహజ ఎరువులు వాడితే తులసి మొక్క ఆరోగ్యంగా పెరుగుతుందని చెబుతున్నారు. సరైన సంరక్షణతో తులసి మొక్క ఇంట్లో ఆరోగ్యం, ప్రశాంతత, సానుకూలతను తీసుకువచ్చే సహజ సంపదగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వరుణ్ తేజ్ కెరీర్‌కు కీలక మలుపు..!



**హైదరాబాద్** మెగా బ్రదర్ నాగబాబు వారసుడిగా ముకుంద చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తొలి సినిమాతోనే మంచి గుర్తింపును సంపాదించాడు. ఆ తరువాత మాస్ మూసలో ఇరుక్కోకుండా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిర్మించుకున్నాడు. కమర్షియల్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక కథలను స్వీకరిస్తూ యువ హీరోల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాడు. అయితే గత కొంతకాలంగా వరుస పరాజయాలు ఎదురవ్వడంతో వరుణ్ తేజ్ కెరీర్‌పై ఒత్తిడి పెరిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మార్కెట్ పరంగా కూడా కొంత ప్రభావం పడిందన్న టాక్ సాగుతోంది. ఈ పరిస్థితుల్లోనే మళ్లీ విజయబాట పట్టాలనే లక్ష్యంతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్టుల ఎంపికలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కెరీర్‌ను మలుపుతిప్పే బలమైన హిట్ కోసం కథలను ఆచితూచి పరిశీలిస్తున్నాడని సమాచారం. ఈ క్రమంలో తాజాగా వినిపిస్తున్న ఓ వార్త సోషల్ మీడియాలో భారీగా చర్చకు దారి తీసింది. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో వరుణ్ తేజ్ సినిమా చేయబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. భారీ విజయాన్ని అందుకున్న చిత్రాలతో దర్శకుడిగా తన సత్తా నిరూపించుకున్న అట్లీ ప్రస్తుతం అగ్ర హీరోలతో భారీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నాడు. ఆయనతో వరుణ్ తేజ్ కాంబినేషన్ నిజమైతే, ఇది వరుణ్ కెరీర్‌లోనే అతిపెద్ద టర్నింగ్ పాయింట్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. వరుణ్ కోసం ఓ పవర్‌ఫుల్ కమర్షియల్ యాక్షన్ కథ సిద్ధంగా ఉందన్న ప్రచారం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా, ఈ వార్త ఒక్కసారిగా వరుణ్ తేజ్ మార్కెట్‌పై పాజిటివ్ బజ్‌ను తీసుకొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న కొరియన్ కనకరాజు చిత్రంలో నటిస్తున్నాడు. హారర్ కామెడీ నేపథ్యంతో, కొరియన్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమా ఫలితం, అలాగే అట్లీ కాంబోపై వస్తున్న వార్తలు వరుణ్ తేజ్ కెరీర్‌ను మళ్లీ సరైన దిశలోకి తీసుకెళ్లే అవకాశముందని అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# జైలర్ 2 షెడ్యూల్‌లో షారుక్ ఖాన్..






**హైదరాబాద్** తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మోస్ట్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఇప్పటికే శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు తిరిగి కనిపించనున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడవడంతో సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం జైలర్ 2 తదుపరి షెడ్యూల్ ముంబైలో ప్రారంభం కానుంది. వచ్చే వారం నుంచి మొదలయ్యే ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలిసింది. ఈ దశలో ఆయనపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారని సమాచారం. నెల్సన్ షారుక్ ఖాన్‌ను ఏ తరహా ప్రత్యేక పాత్రలో చూపించబోతున్నాడన్నది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. రజినీకాంత్, షారుక్ ఖాన్ కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారా అనే ఆసక్తి అభిమానుల్లో ఉత్కంఠను పెంచుతోంది. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించారు. ఈ సీక్వెల్‌లో విద్యాబాలన్, సంతానం తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారని సమాచారం. మొదటి భాగంలో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, తమన్నా, మోహన్ లాల్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సీక్వెల్‌లో ఇంకా ఎవరెవరు కనిపించనున్నారన్న విషయంపై త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# పాక్ ఆడకున్నా సరే శ్రీలంక వెళ్లనున్న భారత జట్టు..




**కొలంబో** మహిళలతో పాటు పురుషుల టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో పాకిస్థాన్ జట్టు వైఖరితో ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15న శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే టోర్నమెంట్‌లో పాల్గొంటామని స్పష్టం చేసిన పాకిస్థాన్, భారత జట్టుతో మాత్రం ఆడబోమని తేల్చిచెప్పింది. ఈ అంశంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇప్పటికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డును హెచ్చరించినట్లు సమాచారం. ఈ అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ భారత జట్టు మాత్రం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15న శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్లనుంది. పాకిస్థాన్ ఆడకపోతే భారత జట్టు ఎందుకు అక్కడికి వెళ్లాలన్న ప్రశ్నకు నిపుణులు సమాధానం చెబుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల ప్రకారం మ్యాచ్ జరగాల్సిన వేదికకు నిర్ణీత సమయంలో హాజరవ్వడం తప్పనిసరి కావడంతో భారత జట్టు శ్రీలంకకు ప్రయాణిస్తుందని తెలిపారు. మ్యాచ్‌కు ముందు భారత ఆటగాళ్లు యథావిధిగా ప్రాక్టీస్ సెషన్లలో పాల్గొంటారు. మ్యాచ్ రోజున స్టేడియానికి చేరుకుని నిర్ణీత సమయం వరకు వేచి ఉంటారు. పాకిస్థాన్ జట్టు మైదానంలోకి రాకపోతే మ్యాచ్ రిఫరీ అధికారికంగా మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటిస్తాడు. ఆ తర్వాత భారత జట్టుకు వాక్ ఓవర్ లభించి, ప్రక్రియ పూర్తయ్యాక జట్టు తిరిగి స్వదేశానికి చేరుకుంటుంది. ఈ విధంగా నిబంధనల ప్రకారం వ్యవహరించేందుకే పాకిస్థాన్ ఆడకున్నా భారత జట్టు శ్రీలంకకు వెళ్లనుందని క్రికెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఇది కేవలం క్రికెట్ కాదు రూ.4500 కోట్ల వ్యాపారం..



**కొలంబో** టీట్వెంటీ ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ ఇప్పుడు కేవలం క్రీడా పోరాటంగా కాకుండా భారీ ఆర్థిక అంశంగా మారింది. ఈ ఒక్క మ్యాచ్ విలువ సుమారు రూ.4500 కోట్లుగా అంచనా వేయబడుతోంది. ప్రసార హక్కులు, ప్రకటనలు, స్పాన్సర్‌షిప్, టికెట్ అమ్మకాలు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు కలిపి ఈ స్థాయి వ్యాపారం జరుగుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈ మ్యాచ్‌ను టోర్నమెంట్‌కు వెన్నుదన్నుగా భావిస్తారు. పాకిస్థాన్ భారత్‌తో మ్యాచ్ ఆడబోమని వెనుకడుగు వేయడంతో అంతర్జాతీయ క్రికెట్ మండలి తీవ్రంగా స్పందించింది. ఇది రాజకీయ అంశం కాదని, భారీ ఆర్థిక నష్టాలకు దారి తీసే నిర్ణయమని హెచ్చరించింది. ఒకవేళ ఈ మ్యాచ్ రద్దయితే ప్రసార సంస్థలకు ఒక్క మ్యాచ్ ద్వారానే రూ.300 కోట్లకు పైగా ప్రకటనల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రసార సంస్థలు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ మ్యాచ్ రద్దు ప్రభావం కేవలం ప్రసారకర్తలకే కాకుండా క్రికెట్ బోర్డులపై కూడా పడనుంది. అంచనాల ప్రకారం భారత్, పాకిస్థాన్ బోర్డులకు చెరో రూ.200 కోట్ల మేర ప్రత్యక్ష, పరోక్ష నష్టం వాటిల్లే అవకాశం ఉంది. భారత్ ఈ నష్టాన్ని భరించగలిగినా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు మాత్రం ఇది తీవ్ర దెబ్బగా మారుతుందని విశ్లేషకులు అంటున్నారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆదాయంలో పాకిస్థాన్‌కు ఏడాదికి గణనీయమైన వాటా లభిస్తోంది. నిబంధనలను ఉల్లంఘించి స్వచ్ఛందంగా మ్యాచ్‌కు దూరమైతే ఆ నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు జరిమానాలు, చట్టపరమైన సమస్యలు, భవిష్యత్తులో టోర్నమెంట్ల నిర్వహణ అవకాశాలు కోల్పోయే పరిస్థితి కూడా తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు. ఆర్థిక నష్టాల కంటే పెద్ద సమస్య ప్రతిష్ఠకు భంగం కలగడమేనని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకసారి పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రమాదకరంగా భావించబడితే భవిష్యత్తులో ప్రసార హక్కుల విలువ తగ్గడం, స్పాన్సర్లు వెనక్కి తగ్గడం తప్పదని అంటున్నారు. ఈ ఒక్క నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్ భవిష్యత్తుపై దీర్ఘకాల ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com